క్లుప్తంగా

పరామర్శ



అప్పలనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: మండలంలోని గుజ్జింగివలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అట్టాడ అప్పలనాయుడు అనారోగ్యంతో వారం క్రితం మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గుజ్జింగివలస గ్రామానికి సోమవారం వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అప్పలనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు వైఎస్సార్‌సీపీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న జాగరం గ్రామ వాసవీక్లబ్ అధ్యక్షుడు ప్రసాదరావు

జామి: మండలంలోని జాగరం గ్రామంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ (జాగరం) అధ్యక్షుడు ఇందు కూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. తొలిరోజు ప్రయాణికు లకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన



విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: మండలంలోని ఆకులసీతంపేట ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ బాలభాస్కరరావు సోమవారం సందర్శించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, టీచర్ల లెసెన్ ప్లాన్, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. చదువులో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వంటకాలను, పాఠశాల లోని పోలింగ్ బూత్‌లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



అన్నంరాజుపేటలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

జామి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని కోరుతూ ఎం.కె.వలస, అన్నంరాజుపేట గ్రామాల్లో ఎస్.కోట సీఐ ఉపేంద్ర, జామి ఎస్‌ఐ వీరబాబు ఆధ్వర్యంలో సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కేంద్రబలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం



ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందిని సన్మానిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

శృంగవరపుకోట: ఏపీఎస్ ఆర్టీసీలో గత 37 ఏళ్లుగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు జాగరపు అప్పారావు, అల్లు సత్యనారాయణ, శేషగిరిరావును ఆర్టీసీ సిబ్బంది డిపో మేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సహచర ఉద్యోగులు పదవీ విరమణ చేసిన ఉద్యోగులతో వారి అనుభవాలను పంచుకున్నారు.

నేడు నేత్ర వైద్యశిబిరం

చీపురుపల్లి: స్థానిక ఆంజనేయపురం రోడ్‌లోని మానవీయత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు బి.వి.గోవిందరాజులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో ఉదయం 9.30 గంటల నుంచి గరివిడి లయన్స్ కంటి ఆస్పత్రి సిబ్బంది సేవలందిస్తారని పేర్కొన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు కూడా చేయనున్నట్లు తెలిపారు.

పగటి వేషగాళ్లు వస్తారు జాగ్రత్త..!

- ఎన్నికల వచ్చే సరికి ముసుగులు వేసుకుని వస్తారు
- మళ్లీ ఐదేళ్లు కనిపించరు
- రూపాయి అవినీతి లేకుండా పథకాలు అమలు చేశాం
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అలజంగిలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ



మంత్రి బొత్సకు విజయ తిలకం దిద్దుతున్న సర్పంచ్ రమణమ

చీపురుపల్లి: పండగల సమయాల్లో గ్రామాల్లోకి పగటి వేషగాళ్లు వచ్చినట్లు.. అయిదేళ్లు ప్రజలు ఏమైపోయినా పట్టించుకోకుండా ఎన్నికలు వచ్చే సరికి టీడీపీ నేతలు ఓట్లు అడగడానికి వస్తారని, అలాంటి ముసుగు దొంగలతో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. మండలంలోని అలజంగి గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకోసారి మాత్రమే టీడీపీ నేతలు కనిపిస్తారని, మాయ, మోసపు మాటలు చెప్పి ఓట్లు దండుకుని ప్రజలను మోసం చేయడమే వారి విధానమని అన్నారు. ఎన్నికలయ్యాక మళ్లీ అయిదేళ్ల వరకు వా రు కనిపించరని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హామీలను 99 శాతం అమలు చేసి చూపించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ అయిదేళ్ల పాలనలో అలజంగి గ్రామ ప్రజలకు రూ.15 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అంద జేశామని వివరించారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడైనా ఒక్క రూపాయి అవినీతి జరిగిందా అని ప్రజలను ప్రశ్నించారు. లబ్ధిదారులు పథకాల కోసం ఎవరికైనా లంచం ఇచ్చామని చెబితే తలదించుకుంటామన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా నిజాయితీగా పరిపాలన సాగించినట్లు చెప్పారు. పేదల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకునేందుకు వ్యయపరిమితిని రూ.25 లక్షలకు పెంచినట్లు వివరించారు. పేదలకు ఎలాంటి జబ్బు చేసినా వైద్యానికి అయ్యే మొత్తం ఖర్చంతా ప్రభుత్వమే భరించుకుంటుందన్నారు. పేద పిల్లలు ప్రపంచ దేశాల్లో పోటీ పడాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన, మధ్యాహ్నం భోజన పథకం, అమ్మ ఒడి ద్వారా రూ.15 వేలు అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మహిళల ఆత్మ గౌరవాన్ని సీఎం జగన్ పెంపొందిం చారని అన్నారు.2004లో తనకు తొలిసారి ఓటు వేసినప్పటి నుంచి ప్రజల కష్టసుఖాల్లో ఉన్నానని, భవిష్యత్‌లో కూడా ఏ కష్టం, అవసరం వచ్చినా ప్రజల కోసం 24 గంట లూ అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పేదలపై టీడీపీ కక్ష కట్టింది



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ఉత్తరాంధ్ర వైఎస్సార్‌సీపీ డిప్యూటీ కో-ఆర్డినేటర్,జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివా సరావు మాట్లాడుతూ పేదలపై టీడీపీ కక్ష కట్టిందని, అందుకనే ఒకటో తేదీన పేదలకు అందాల్సిన పింఛన్లు అందలేదన్నారు. వలంటీర్లపై టీడీపీ ప్రోద్బలంతోనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, పేదలకు ఒకటో తేదీన అందాల్సిన పింఛన్లను దూరం చేశారన్నారు. నియోజకవర్గానికి టీడీపీ తరఫున కొత్త నాయకులు వస్తున్నారని మే 13 తర్వాత ఎక్కడుంటారో వారికే తెలియదన్నారు. కానీ తమకు ప్రజలు అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ప్రజల్లోనే ఉన్నామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో టీడీపీ నేతల మాయ, మోసం మాటలు నమ్మకండని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో అంతా సమష్టిగా అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొత్స సందీప్, సర్పంచ్ రఘుమండ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయు డు, బెల్లాన వంశీకృష్ణ, రఘుమండ త్రినాథ, రేవల్ల సత్తిబాబు, బవిరి రవిశంకర్ పాల్గొన్నారు.

దివ్యాంగులు, వృద్ధులతో రాజకీయమా..!

- చంద్రబాబు తీరుపై ఎమ్మెల్యే కడుబండి ధ్వజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయకుండా తన అనుచరులతో కలిసి ఎన్నికల కమిషన్ ద్వారా అడ్డుకోవడం చంద్రబాబునాయుడి నీచత్వానికి పరాకాష్ట అని, దివ్యాంగులు, వృద్ధుల విషయంలో ఇలాంటి నీజ రాజకీయాలు అవసరమా అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రశ్నించారు. స్థానిక క్యాంపు ఆఫీస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడినవాళ్లు, మతిస్థిమితం లేనోళ్లు, వితంతువులు ఇబ్బందులు లేకుండా తమ ఇంటి వద్దనే ప్రతీ నెల పింఛన్ అందుకునేవారని అన్నారు. సిటిజన్ ఫర్ డెమొక్రసీ పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ సభ్యుడు నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను చంద్రబాబు అడ్డం పెట్టుకుని చేసిన దుర్మార్గపు చర్య అయిదేళ్ల తర్వాత మళ్లీ దివ్యాంగులకు అవస్థలు తెచ్చిపెట్టిందన్నారు. సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి, ప్రతి నెలా 1వ తేదీన తెల్లారేసరికి గుమ్మం వద్దకు వలంటీర్లు వచ్చి పింఛను సొమ్ము ఇచ్చేవారని, ఇప్పుడు చంద్రబాబు, నిమ్మగడ్డ పుణ్యమాని మళ్లీ వృద్ధులు, రోగులు, దివ్యాంగులు సచివాలయాల వద్ద ఎండలో పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. నిమ్మగడ్డ ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ ఎలక్షన్ కోడ్ ముగిసేదాకా పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను పక్కన పెట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం బాధాకరమన్నారు. తొలి నుంచి వలంటీర్ వ్యవస్థపై ఏడుస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇప్పుడు విషం కక్కుతున్నారన్నారు. పింఛన్లు ఎవరు ఇస్తారు, ఎప్పుడు ఇస్తారు, ఎక్కడ ఇస్తారో అన్న సమాచారం కరువై లబ్ధిదారులు ఆందోళన పడుతున్నారన్నారు. ఇప్పుడు దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగులు మళ్లీ మండే ఎండల్లో గ్రామాలు దాటి, సచివాలయాల వద్ద బారులు తీరాల్సి వస్తుందన్నారు. వాళ్ల ఉసురు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు తగులుతుందన్నారు. చంద్రబాబు నిమ్మగడ్డను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు జె.సూర్యారావు, యామినీదేవి, డి.పార్వతి పాల్గొన్నారు.

● ప్రతి ఓటు కీలకమే..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమేనని, ఓటర్లందరినీ కలిసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక క్యాంపు ఆఫీస్‌లో మండల బూత్ కమిటీ సభ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో సంక్షేమ పథకాలను అందుకోని కుటుంబమే లేదన్నారు. పోలింగ్‌లోగా ప్రతీ ఇంటికి నాలుగైదు దఫాలు వెళ్లి వారికి చేసిన మేలును జ్ఞాపకం చేసి, ఓటు అడగాలని దిశానిర్దేశం చేశారు. నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంత్రి బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీ లక్ష్మి విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్నారని, ఆమె గెలుపులో ఎస్.కోట నియోజకవర్గమే కీలకమని అన్నారు. మంత్రి బొత్స ఎస్. కోట నియోజకవర్గంపై నమ్మకంతో ఉన్నారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఓట్లు సాధించాలన్నారు. పార్టీ ఎస్.కోట మండల అధ్యక్షుడు మోపాడ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో నాలుగో స్థానం

మెరకముడిదాం: ఉపాధి హామీ పథకం ద్వారా 2022–23 ఆర్థిక సంవత్సరంలో వేతనదారులకు 100 రోజుల పని కల్పించడంలో జిల్లాలో మెరకముడిదాం మండలం నాలుగో స్థానంలో నిలిచిందని ఎంపీడీఓ ఎం.పావని, ఇన్‌చార్జి ఏపీఓ నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 3,227 జాబ్‌కార్డులకు 100 రోజుల పనిదినాలను పూర్తి చేశామని చెప్పారు. మరోవారం రోజుల్లో కొత్త పనులు ప్రారంభించాలని సూచించారు. ఉద్యానవనానికి సంబంధించి 43 ఎకరాల్లో కొబ్బరి, మామిడితోటలు పెంచేందుకు 43 మంది రైతులకు ప్రభుత్వం మొక్కలు సమకూర్చిందని, వాటిని త్వరలో రైతులు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 80 మంది రైతులకు ఫారం పాండ్స్ మంజూరయ్యాయని, ఆ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.

కేసుల్లో ఇరుక్కోవద్దు



చీపురుపల్లి: గత్సలవలసలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ కిరణ్‌కుమార్‌నాయుడు



లక్కవరపుకోట: రెల్లిగౌరమ్మపేట గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ గోపాలరావు



కొత్తవలస : చీడివలస గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రశేఖర్

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనవసరంగా గొడవలకు దిగితే కేసులు తప్పవని, విద్యార్థులు కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ నాశనమవుతుందని ఎస్‌ఐ కె.కిరణ్ కుమార్‌నాయుడు అన్నారు. ఎన్నికల నిబంధనలపై మండలంలోని పెదనడిపల్లి, గత్సలవలస గ్రామాల్లో ప్రజలకు ఆదివారం రాత్రి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందు కు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.ఎన్నికల కేసుల్లో ఇరుక్కుంటే ఎంతటి వారైనా బయటకు రాలేరని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

లక్కవరపుకోట: ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్‌ఐ గోపాలరావు అన్నారు. మండలంలోని రెల్లిగౌరమ్మపేట గ్రామంలో ఎన్నికల నియమావళిపై గ్రామ స్తులకు సోమవారం సాయంత్రం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామరస్యంగా నడుచుకోవాలని, పంతాలకు పోయి గొడవలకు దిగవ ద్దని, కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ పెద్దలు పినిశెట్టి కిష్టప్పదొర, పినిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన

కొత్తవలస: మండలంలోని చీడివలస,సుందరయ్యపేట గ్రామాల్లో ఎన్నికల నియమావళిపై ప్రజలకు కొత్తవలస సీఐ ఎస్.చంద్రశేఖర్ సోమ వారం రాత్రి అవగాహన కల్పించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని సీఐ అన్నారు.

పక్కాగా ఎన్నికల కోడ్ అమలు చేయాలి

వేపాడ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని, అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని ఎంపీడీఓ నిశ్చల అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఉండ కూడదన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసు కో వాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 4వ తేదీ నుంచి సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ చేసే విధానంపై సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతీ వలంటీర్ నుంచి సెల్ ఫోన్‌లు, సిమ్ కార్డులు తీసుకుని భద్రపరచాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పింఛన్ల పంపిణీపై జిల్లా అధికారులు పలు సూచనలు చేశారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు

మెరకముడిదాం: సమ్మర్‌క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా గర్భాం గ్రామంలోని తాగునీటి బోర్లకు ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సోమవారం మరమ్మతులు చేశారు. మండలంలో 22 రోజులుగా సమ్మర్‌క్రాష్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, బోర్లకు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.ఈశ్వరరావు తెలిపారు.

విద్యుత్ ఆదాపై అవగాహన

లక్కవరపుకోట: విద్యుత్ ఆదాపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మండలంలోని జమ్మాదేవిపేట మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యు.విజయ్‌కుమార్‌పాత్రో అన్నారు. విద్యుత్ పొదుపుపై జమ్మాదేవిపేట నుంచి రంగాపురం వరకు విద్యార్థినిలుతో కలిసి సోమవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు విద్యుత్ పొదుపు అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం,క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

4న మండల సర్వసభ్య సమావేశం

బొండపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 4వ తేదీన ఎంపీపీ చల్లా చలంనాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు స మావేశం ప్రారంభమవుతుందని మండల పరిషత్ సభ్యులు,అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అవినీతి రహిత,సంక్షేమ పాలన అందించాం



తానవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జామి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు అవినీతి రహిత, సంక్షేమపాలన అందిందని, ఇంటింటికీ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తాన వరం, ఆర్.బి.పురం గ్రామాల్లో సోమవారం సాయం త్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికా రు. తానవరంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలవద్దకు పాలన తీసుకు వచ్చామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అరకొరగా అమలుచేసిన పథకాలను సైతం ఆ పార్టీ కండువాలు వేసు కున్నవారికే ఇచ్చారని, టీడీపీ సానుభూతి పరుల నుంచి కూడా పథకాల మంజూరుకు జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకున్నాయని విమర్శించారు. ఎన్ని కల సమయం కావడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మోసపూరిత మాటలు చెబు తారని, అమలు కాని హామీలు ఇస్తారని, వారిని నమ్మవద్దని ప్రజల కు సూచించారు. మహిళలు,రైతులు, పేదలు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పరిపాలన సా గించారని, నవర త్నాల పథకాలతో పేద ఇళ్లలో వెలుగులు నింపారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝా న్సీ లక్ష్మిని గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్‌లు గొర్లె బుచ్చమ్మ, వర్రి కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు శిరికి నాగేశ్వరరావు,ముగడ కనకరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, జెడ్పీటీసీ గొర్లె సరయు, జేసీఎస్ కన్వీనర్ శిరెడ్డి చందునాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కిలారి సూర్యా రావు, జాగరం ఎంపీటీసీ సభ్యుడు పి.నరసింహనాయుడు, చింతాడ సర్పంచ్ ఏ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రగతి కోసం మళ్లీ జగనే సీఎం కావాలి



మరడాంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి ఊతంగా నిలిచాయని, పేద ప్రజల ప్రగతి కోసం, వారి పిల్లల ఉన్నత చదువుల కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జగన్ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని మరడాం గ్రామంలో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కులం, మతం,పార్టీలు చూడకుండా పథకాలు అందజేశామన్నారు. నాడు-నేడులో భాగంగా పాఠశాలలను, ఆస్పత్రులను అభివృద్ధి చేశామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని వివరించారు. మరడాం గ్రామానికి జాతీయ రహదారి–26 నుంచి సిమెంట్ రోడ్డు నిర్మించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. ఇదే పంచాయతీలో కేంద్ర గిరిజన విశ్వ విద్యా లయాన్ని నిర్మిస్తున్నామని వివ రించారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మవద్దని, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే కుమారుడు గురునాయుడు, స్థానిక నాయకులు పోతల శంకరరావు,మచ్చిట్టి ఆదినారాయణ, నడిరెడ్ల ఆదినారాయణ, పోతల అర్జున, జీరు గోవింద, దాసు తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి



బొండపల్లి: కొండకిండాంలో కార్యకర్తలతో సమావేశమైన మండల నాయకులు



గంట్యాడ: మాట్లాడుతున్న నరసింహమూర్తి, జైహింద్‌కుమార్

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా పని చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఒంపల్లి, కొండకిండాం, కిండాం అగ్రహా రం గ్రామాల్లో నాయకులు,కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ అయిదేళ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఫ్యానుగుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బొత్స అప్పలనరస య్యను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే అప్పలనరసయ్య అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ పల్లి రఘు, ఒంపల్లి, కొండకిండాం,కిండాం అగ్రహారం సర్పంచ్‌లు పెద్దమజ్జి, ఆదిలక్ష్మి,లండా నారాయణమ్మ, బుంగ దేవుడు, నాయకులు పెద్దమజ్జి గోపి, భోపారపు శ్రీను పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ మేలు చేసిన వ్యక్తి సీఎం జగన్

గంట్యాడ: రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వసాది,రామభద్రపురం, కొత్తవెలగాడ, మోకాలుపాడు గ్రామా ల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో వారు సోమవారం సమావేశం నిర్వహించారు. పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పార్టీ మండల అధ్యక్షులు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, నాయకులు బండారు సూర్యారావు, కర్రి సాంబమూర్తి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.